
సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ


suryaapragnamagazine@gmail.com

బుధవారం 8 అక్టోబర్ 2025

పేజీలు 8



పాలిటీ



# ప్రైవేటుజాబ్ చేస్తూ ప్రిపరేషన్ చేయండి..!

## తెలుగు సాహిత్యం ★ Reasoning ★ జాగ్రఫీ



స్థానిక సంస్థలు

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి



ఎకానమి



రైల్వేలో ఉద్యోగాలు

# పోటీ పరీక్షల గైడెన్స్

# ప్రైవేట్ జాబ్ చేస్తూ ప్రిపరేషన్ చేయండి! ఖాళీగా ఉండొద్దు!

**నేడు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఇదిగో నోటిఫికేషన్, అదిగో నోటిఫికేషన్ అంటూ ఐదేళ్ళ పాటు తాత్సారం చేసి చివరకు ఎన్నికల ముందు నోటిఫికేషన్‌లు విడుదల చేస్తున్నారు. దీంతో నిరుద్యోగులు ప్రిపరేషన్ కొనసాగించాలా.. వద్దా.. అనే సందిగ్ధంలో ఉన్నారు. ఒక అత్యుత్తమ ఆలోచన ఏంటంటే చిన్నా పెద్దా ఏదో ఒక ప్రయివేటు జాబు చేస్తూ చదువుకోవటం.**


జీవితంలో ఒకటి రెండుసార్లే ఉద్యోగ పరీక్షలు రాసుకోవడానికి అవకాశం లభిస్తుంది. అలా కాక సెంట్రల్ ఎగ్జామ్స్ అయితే, మరియు మనం మ్యాథమేటిక్స్, జనరల్ ఇంగ్లీష్‌లలో ప్రావీణ్యం కలవారిమయితే నాలుగైదు సార్లు పరీక్ష రాసుకుని ఉద్యోగం సాధించే అవకాశం ఉంది. ఎంతో విలువైన 18 సంవత్సరాల నుండి వచ్చే పోటీ పరీక్షల అర్హత నాలెడ్జబుల్ పర్సన్స్ ఎవరున్నా వారికి ఉద్యోగాలు లభిస్తాయి. మనకి సర్కారీ నౌకరీ రాకపోవటానికి కారణం మనం స్కిల్స్‌ని బలంగా నేర్చుకోకపోవటమే. అలాగని యువతని మనం తప్పు పట్టలేము. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు కాకుండా, స్టేట్ గవర్నమెంట్ జాబ్స్ వచ్చేటప్పటికి నోటిఫికేషన్‌లపై ఎన్నికలు ప్రభావితం చేస్తాయి. ఎన్నికలపుడే ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు వెలువరిస్తారు. ఐదేళ్ళ పాటు ఇదిగో నోటిఫికేషన్, అదిగో నోటిఫికే షన్ అంటూ తాత్సారం చేసి చివరకు ఎన్నికలు ఆర్నెల్లు ఉన్నవనగా నోటిఫికేషన్‌ల కుండపోత వర్షం కురివి స్తారు. ఇక్కడే అభ్యర్థులు తికమకకి గురవుతారు. ఎండిపోయిన ఎడారి నుండి నోటిఫికేషన్‌ల జలపాతం వరకు చేరుకోగానే అభ్యర్థులలో ఏ పరీక్ష రాసుకోవాలో తెలియని పరిస్థితి. గ్రూప్స్ రాయాలా, డిఎస్సీ రాయాలా? పోలీస్ పరిక్షలు రాయాలా? అని మీమాంసలో ఉండి ఏ పరీక్షకు సరిగ్గా ప్రిపేర్ అవ్వరు. మూడూ పోతాయి. ప్రభుత్వానికి ఒక పద్ధతీ పాడూ ఉండదు.

లిటరల్లీ ప్రభుత్వాలు గెలవడానికి నిరుద్యోగులు, ఉద్యోగులు కావాలి. గెలిచిన తర్వాత నిర్లక్ష్యానికి గురి అయ్యేది ఈ రెండు వర్గాలే కావడం ఆనవాయితీ. పాలిత ప్రభుత్వాలు ఏవయినా, ఏ పార్టీవి అయినా వాటి పాలసీ ఒకటే. మరి ఇలాంటి సందిగ్ధ పరిస్థితి వచ్చినపుడు యువత సర్కారీ కొలువులకే ఎదురు చూడాలా? ప్రిపేరవ్వాలా? లేదా మరో మార్గాన్వేషణ చేసుకోవాలా? అన్నది కూడా అవసరమే. ఎందుకంటే మనకు మన జీవితం ముఖ్యం. మనపై ఆధారపడి ఉన్నవారు ముఖ్యం. ఉన్నది ఒక్కటే జీవితం. మరి కాలం గడిచ కొద్దీ జాబ్ రాకపోతే, సాధించకపోతే, పరీక్షల్లో విశ్వసనీయత తగ్గితే, పేపర్లు లీకేజీలు లాంటి ప్రమాదం పడితే దానిని మీ జీవితంలో కీలకమయిన ఎమోషన్‌గా అస్సలు తీసుకోవద్దు. ఇది వ్యవస్థతో పని. ఒకరిది కాదు. చాలా మన ఫ్యామిలీలలో తండ్రి చూపిన బాట ఉంటుంది. చుట్టాలు చూపించే బాట ఉంటుంది. వ్యవసాయమో, వ్యాపారమో ఏదో ఒక మార్గం ఉంటుంది. ఎవరో అన్నట్లు మనం బతకటానికి వేయి మార్గాలున్నాయి.

నోటిఫికేషన్ పడినపుడు మనకు వయసు కూడా ఉండి గట్టిగా ఒక హిట్ ఇద్దాం. ఈ ప్రిపరేషన్‌లో ఎక్కడా కూడా లీకేజీలు ఉండవద్దు. అనగా సీరియస్ ఎటెమ్ట్ ఇవ్వాలి. జాబ్ రాకపోతే.. సాధించలేకపోతే అది వేరే సంగతి. కానీ ఉన్న పరిమిత ఆప్షన్స్‌ని మాత్రం పొదుపుగా వాడుకోవాలి. పవిత్రంగా ప్రిపరేషన్ చేయాలి.

నేనంటాను, ప్రభుత్వాల తీరుని గనక మనం గమనిస్తే ఒక ఐదేళ్ళలో ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే నోటిఫికేషన్‌లు వస్తాయి. ఒకవేళ జాబ్ కేలండర్‌లో వస్తే ప్రతి ఏటా ఎన్నో కొన్ని ఉద్యోగాలతో నోటిఫికేషన్‌లు వస్తాయి. అంటే పరీక్ష రాసుకునే ఛాన్సులు పెరుగుతాయి. ఆటోమేటిక్‌గా జాబ్స్ కొట్టుకోవటానికి అవకాశం లభిస్తుంది. ఉభయ తెలుగు రాష్ట్రాలు జాబ్ కేలండర్‌ని జనవరి నుండి ఇస్తాము అంటున్నాయి. ఇందు కొరకు కొన్ని లక్షల మంది యువత చకోర పక్షుల్లా ఎదురుచూస్తున్నారు. ఒక ఉద్యోగానికి పోటీ వందలు దాటి వేలల్లోకి పోయింది. అయినా పట్టుదల వదలని విక్రమార్కుల్లా జాబులు కొట్టేవారు కొడుతూనే ఉన్నారు. కొలువుల్లో చేరుతూనే ఉన్నారు. వారిలో మనం ఎందుకు చేరలేకపోతున్నాము అనేదే బాధతో కూడిన అంశం.


ఒక అత్యుత్తమ ఆలోచన ఏంటంటే చిన్నా పెద్దా ఏదో ఒక ప్రయివేటు జాబు చేస్తూ చదువుకోవటం. దీనివల్ల లాభాలు చాలా ఉన్నాయి. ఒకటి, పాకెట్ మనీ వస్తుంది. రెండు, మనం కూడా ఎంతో కొంత సంపాదిస్తున్నాము అనే సెల్ఫ్ కాన్ఫిడెన్స్ వస్తుంది. మూడవది, మీలో నాయకత్వ లక్షణాలు బిల్డ్ చేసుకుంటే మీరే ఆ ప్రయివేటు జాబ్‌తో సాధించిన అనుభవంతో మరో కొత్త స్టార్టప్‌లాంటి దానిని ప్రారంభించుకోవచ్చు. నాలుగవది, ఉద్యోగాల నోటిఫికేషన్‌లు పడినపుడు చేసే జాబ్‌కి సెలవు పెట్టి సీరియస్ ప్రిపరేషన్ చేయవచ్చును. ఐదవది, అదే ప్రైవేటు ఆర్గనైజేషన్‌లో బాస్ తరువాత బాస్ స్థాయికి చేరవచ్చు. ఇపుడు నేను చెప్పిన ఈ ఐదు ఆప్షన్‌లు సీరియస్‌గా జరిగేవి కూడా. మీరు నాతో అనవచ్చు ఏమని, ప్రైవేటు జాబులు కూడా దొరకడం లేదు అని. కానీ ఈ విషయంలో నేను మీతో విభేదిస్తాను. ఇవాళ, రేపు ఎన్నో ప్రైవేటు ఉద్యోగాలున్నాయి. ఏదో ఒకటి, ప్రపంచం పరుగెడుతోంది. ఆ దేశం, ఈ దేశం అని తేడా లేకుండా దేశ విదేశాల కంపెనీలు ఇండియాలో పెట్టుబడి పెట్టి రకరకాల రంగాల్లో రాణిస్తున్నాయి. వానిలో ఎక్కడో ఒకచోట, ఏదో ఒక చోట పనిచేసి పావలా డబ్బులు సంపాదించలేమా? చెప్పండి. నోటిఫికేషన్లు పడగానే కావాలంటే సెలవులు పెట్టేసి అపుడు సీరియస్‌గా ప్రిపేరవ్వవచ్చు. అప్పటివరకు ఒకపక్క ప్రైవేటు జాబ్ చేస్తూనే ప్రిపరేషన్ సాగించాలి. ఏదో ఒకటి, చిన్నదా? పెద్దదా జాబ్? అని చూడవద్దు. చేసుకుంటూ పోతుండటమే. దీనివల్ల మీకు అపారమయిన అనుభవం వస్తుంది. అది ఎక్కడో ఒకచోట మీ లైఫ్‌లో మీకు పనికి వస్తుంది. కష్టపడి చెడిపోయినవారు ఈ ప్రపంచంలో ఎవరూ లేరు. నేను మీకు చాలా కథలు చెప్పగలను. కానీ ఇది జీవితం. ఒక్కటే జీవితం. కనుక ఏదో ఒకటి చేసుకోవాలి. ఎంతగా మీరు బిజీ అవ్వాలంటే ఏదయినా కాంపిటీటివ్ పరీక్షల వీడియోని చూసినట్లయితే దానికి మీ కామెంట్‌లు పెట్టలేనంత బిజీ అవ్వాలి. అలా అయినపుడే మీలో వ్యక్తిగతంగా కూడా మంచి మార్పు వస్తుంది.



ఒక వయసు వచ్చిన తరువాత ఇంట్లో కూడా ప్రెజర్ మొదలవుతుంది. అమ్మాయి అయితే పెళ్ళికి ఒత్తిడి పెరుగుతుంది. ఈ విషయంలోనే తల్లిదండ్రులను కన్విన్స్ చేయడానికి అమ్మాయిలకి తలప్రాణం తోకలోకి వచ్చేస్తుంది. ఒకపక్క నోటిఫికేషన్లు సమయానికి రావు. సంవత్సరాలు, సంవత్సరాలు గడిచిపోతుంటాయి. ఈ ఆందోళన అమ్మాయిలతో పాటు వారి తల్లిదండ్రులు కూడా అనుభవిస్తారు. ఉన్నమేరకు జాబులు ఇచ్చేయడం, కేలండర్ తీసుకొని రావడం అనే కల్చర్‌ని ప్రభుత్వాలు కనుక ఫాలో అయితే సామాజిక సమస్యలు ఉండవు. ఇదీ కాక, సామాజిక మాధ్యమాలు ఎక్కువయి, విస్తృత సమాచారాన్ని డంప్ చేస్తుండటం, అది మన మెదళ్ళను చెడగొట్టడం కూడా నేడు యువతలో అశాంతికి దారి తీస్తుంది.

ఒక ఉదాహరణ చెబుతాను, వయసులో ఉన్న మీ యువత ఒక హీరోనో, హీరోయిన్‌నో పిచ్చిగా అభిమానిస్తారు. హీరో సినిమా రిలీజ్ అయిందంటే వేయి రూపాయలయినా పెట్టి సినిమా చూస్తారు. అది కూడా ఒక పవర్‌ఫుల్ ఎమోషన్‌తో. డబ్బులు లెక్కచేయరు. మీ హీరో సినిమా మీరు చూడవలసిందే. అచ్చం అలాగే మీరు మీ హీరోని పిచ్చిగా అభిమానించినట్లు మీ కెరీర్ పట్ల కూడా అంతటి పిచ్చితనం అవసరం. మీరనవచ్చు అది ఎంటర్‌టైన్‌మెంట్ కదా అని. మరి మన జీవితం వేరేవారికి ఎంటర్‌టైన్‌మెంట్ అవ్వకూడదు కదా! మనలో కూడా కొన్ని వీక్‌నెస్‌లున్నాయి. అవి మీకు, మరియు పైనున్న ఆకాశానికి మాత్రమే తెలుసు. వాటిని తగ్గించుకోవాలి. ఇక్కడ సినిమా చూడొద్దని నేను చెప్పడం లేదు. ఆ లెవల్లో, నెక్స్ట్ లెవల్లో మీ కెరీర్‌ని కూడా ప్రేమించాలి అంటాను నేను. ఈ ప్రేమ వల్ల మిమ్మలను ప్రేమించే తల్లిదండ్రులకి బిపి, షుగర్‌లు రావు.

**ఇది జీవితం, ఒక్కటే జీవితం. మనలను మనం మలచుకోవలసినదే. మన శిల్పాన్ని మనం చెక్కుకోవలసినదే. మన బురదను మనం కడుక్కోవలసిందే.... ప్రయత్నించండి...**



**హిస్టరీ రఫీసార్**
**అసిస్టెంట్ ప్రొఫెసర్**
**సెల్: 9848827238**

## SSC, RRB, PSC Police, Bank Exams

## REASONING ANALOGY

1Q. Select the related word from the given alternatives. Radio : Listener : : Film : ?

(A)Transmission (B)Criticism
(C)Audience (D)Hero

Solution:(C) Audience

Explanation: A listener listens to the radio, and an audience watches a film.

2Q. Select the related word from the given alternatives. Bird : Fish : : Aeroplane : ?

(A) Ship (B) Car
(C) Water (D) Air

Solution: (D) Air

Explanation: Birds fly in the air, fish swim in water, and aeroplanes also fly in the air.

3Q. Select the related word from the given alternatives. Spacious : Capacity : : Scanty

(A) Density (B) Scarcity
(C) Possibility (D) Fancy

Solution: (B) Scarcity

Explanation: Spacious refers to ample capacity, and scanty refers to scarcity.

4Q. Health : Sickness : : Happiness : ? Select the related word from the given alternatives.

(A) Treatment (B) Medicine
(C) Cheerfulness (D) Misery

Solution:(D) Misery

Explanation: Health is the opposite of sickness, and happiness is the opposite of misery.

5Q. Select the related word from the given alternatives. Thermometer : Temperature : : Hygrometer : ?

(A) Stress (B) Humidity
(C) Pressure (D) Density

Solution:(B) Humidity

Explanation: A thermometer measures temperature, and a hygrometer measures humidity.

6Q. Select the related word from the given alternatives. Lock : Key : : Crime : ?

(A) Mystery (B) Criminal
(C) Investigation (D) Conviction


Solution:(C) Investigation

Explanation: A key opens a lock, and an investigation solves a crime.

7Q. Select the related word from the given alternatives. Book : Library : : Animal : ?

(A) Zoo (B) Domestic
(C) Hunter (D) Wild

Solution:(A) Zoo



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous), Madanapalli



# ఇండియన్ పాలిటి పౌరసత్వం

**పౌరసత్వం :**

❍ పౌరసత్వం అనే పదం ఆంగ్లభాషలోని Citizenship అనే పదానికి అనువాదం .

❍ 'Citizenship" అనే పదం లాటిన్ భాషలోని "సివిస్" మరియు "సివిటాస్" అనే పదాల నుండి ఆవిర్భవించింది. సివిస్ అనగా పౌరులు, సివిటాస్ అనగా నగరం అని అర్థం

❍ భారత రాజ్యాంగంలోని రెండవ భాగంలో 5 నుండి 11 వరకు గల ప్రకరణలు దీనిని గురించి వివరిస్తాయి. మన భారత దేశములో ఏకపౌరసత్వ విధానం అమలులో ఉంది. ఈ విధానాన్ని మనం బ్రిటన్ నుండి గ్రహించాము.

❍ పౌరసత్వం అనే అంశం కేంద్ర జాబితాలో ఉంది.

❍ వాస్తవానికి, పౌరసత్వ చట్టం (1955) కూడా కామన్వెల్త్ పౌరసత్వాన్ని అందించింది. కానీ, ఈ నిబంధనను పౌరసత్వ (సవరణ) చట్టం, 2003 రద్దు చేసింది.

❍1955 నాటి పౌరసత్వ చట్టం పౌరసత్వం పొందటానికి ఐదు మార్గాలను నిర్దేశిస్తుంది, అవి జననం, సంతతి, నమోదు, సహజత్వం మరియు భూభాగాన్ని చేర్చడం.

**పౌరసత్వాన్ని పొందే పద్ధతులు :**

**1. పుట్టుకతో పౌరసత్వం :**

❍ జనవరి 26,1950న లేదా తరువాత, కానీ జూలై 1,1987 కి ముందు భారతదేశంలో జన్మించిన వ్యక్తి తన తల్లిదండ్రుల జాతీయతతో సంబంధం లేకుండా పుట్టుకతో భారత పౌరుడిగా ఉంటాడు.

❍ జూలై 1,1987 న లేదా తరువాత భారతదేశంలో జన్మించిన వ్యక్తి తన తల్లిదండ్రులలో ఒకరు పుట్టిన సమయంలో భారత పౌరులైతే మాత్రమే భారత పౌరుడిగా పరిగణించబడతారు.

❍ ఇంకా, డిసెంబర్ 3,2004 న లేదా తరువాత భారతదేశంలో జన్మించిన వారి తల్లిదండ్రులు ఇద్దరూ భారత పౌరులు లేదా వారి తల్లిదండ్రులలో ఒకరు భారత పౌరుడు మరియు మరొకరు వారి పుట్టిన సమయంలో అక్రమ వలసదారు కాకపోతే మాత్రమే భారత పౌరులుగా పరిగణించబడతారు.

**2. వారసత్వంతో పౌరసత్వం :**

❍ జనవరి 26,1950 న లేదా తరువాత భారతదేశం వెలుపల జన్మించిన వ్యక్తి, కానీ డిసెంబర్ 10,1992 కి ముందు, అతని తండ్రి పుట్టిన సమయంలో భారత పౌరుడు అయితే, సంతతికి చెందిన భారత పౌరుడు.

❍ 1992 డిసెంబర్ 10న లేదా ఆ తరువాత భారత దేశం వెలుపల జన్మించిన వ్యక్తి, అతని తల్లిదండ్రులలో ఎవరైనా అతను పుట్టిన సమయంలో భారత పౌరులైతే, భారత పౌరుడిగా పరిగణించబడతారు.

**3. నమోదు ద్వారా పౌరసత్వం :**

❍ కేంద్ర ప్రభుత్వం, ఒక దరఖాస్తుపై, ఈ క్రింది వర్గాలలో దేనికైనా చెందిన వ్యక్తిని (అక్రమ వలస దారుడు కాని వ్యక్తి) భారత పౌరుడిగా నమోదు చేసుకోవచ్చు,

❍అవి: (1) రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయడానికి ముందు 7 సంవత్సరాలు భారతదేశంలో సాధారణంగా నివసించే భారతీయ సంతతికి చెందిన వ్యక్తి (2) అవిభక్త భారతదేశం వెలుపల ఏ దేశంలోనైనా లేదా ప్రదేశంలో సాధారణంగా నివసించే భారతీయ సంతతికి చెందిన వ్యక్తి(3) భారత పౌరుడిని వివాహం చేసుకుని, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయడానికి ముందు ఏడు సంవత్సరాలు భారతదేశంలో సాధారణంగా నివసించిన వ్యక్తి (4) భారత పౌరులుగా ఉన్న వ్యక్తుల మైనర్ పిల్లలు (5) పూర్తి వయస్సు మరియు సామర్థ్యం ఉన్న వ్యక్తి, అతని తల్లిదండ్రులు భారత పౌరులుగా నమోదు చేయబడ్డారు(6) పూర్తి వయస్సు మరియు సామర్థ్యం ఉన్న వ్యక్తి, లేదా అతని తల్లిదండ్రులలో ఒకరు, ఇంతకు ముందు స్వతంత్ర భారత పౌరుడు, మరియు సాధారణంగా భారతదేశంలో నివసించే వ్యక్తి, రిజిస్ట్రేషన్ కోసం వెంటనే పన్నెండు నెలల సామర్థ్యం గల వ్యక్తి .

**4. సహజీకృత పౌరసత్వం :**

❍ భారత ప్రభుత్వం రూపొందించిన చట్టాలకు లోబడి నిర్ణీత అర్హతలు కలిగి దరఖాస్తు చేసుకున్న విదేశీయులకు భారత పౌరసత్వం కల్పించబడుతుంది .అయితే ఈ క్రింది అర్హతలు కలిగి ఉండాలి .

(1)దరఖాస్తు సమర్పించే తేదికి ముందు 12నెలల నుండి భారత దేశములో నివసించి ఉండాలి, లేదా భారత ప్రభుత్వ సేవలలో ఉండాలి, ఈ రెండు కలిపి కూడా ఉండవచ్చు .

(2) పైన పేర్కొన్న 12 నెలల ముందు కాలంలో గడిచిన 14 సంవత్సరాలలో కనీసం 11 సంవత్సరాల పాటు భారత దేశములో నివసించి ఉండాలి లేదా భారత ప్రభుత్వ సేవలలో ఉండాలి.

(3) రాజ్యాంగం లోని 8 వ షెడ్యూల్ లోని ఏదైనా ఒక భాషలో ప్రావీణ్యం కలిగి ఉండాలి .

(4) మంచి ప్రవర్తన కలిగి ఉండాలి

**5. భారత దేశం చేసుకున్న భూభాగాల ద్వారా పౌరసత్వం**

❍1950 జనవరి 26 తర్వాత ఏదైనా కొత్త భూభాగం భారత దేశములో విలినమైనపుడు ఆ భూభాగంలోని ప్రజలకు భారత పౌరసత్వం లభిస్తుంది . ఉదాహరణ పాండిచ్చేరి, గోవా భారత్ లో చేరడం.

**పౌరసత్వం కోల్పోవడం**

❍ పౌరసత్వ చట్టం (1955) చట్టం కింద లేదా రాజ్యాంగం ప్రకారం అంతకుముందు పొందిన పౌరసత్వాన్ని కోల్పోవడానికి మూడు మార్గాలను నిర్దేశిస్తుంది, అవి త్యాగం, రద్దు మరియు లేమి.

**1. త్యాగం ద్వారా**

❍ పూర్తి వయస్సు, సామర్థ్యం కలిగిన భారత పౌరుడు ఎవరైనా తన భారత పౌరసత్వాన్ని త్యజిస్తున్నట్లు ప్రకటించవచ్చు. ఆ ప్రకటనను నమోదు చేసిన తర్వాత, ఆ వ్యక్తి భారత పౌరుడిగా ఉండటం ఆగిపోతుంది. అయితే, భారతదేశం నిమగ్నమైన యుద్ధ సమయంలో అటువంటి ప్రకటన చేస్తే, దాని నమోదును కేంద్ర ప్రభుత్వం నిలిపివేస్తుంది.

❍ ఒక వ్యక్తి తన భారతీయ పౌరసత్వాన్ని త్యజించినప్పుడు, ఆ వ్యక్తి యొక్క మైనర్ బిడ్డ కూడా భారత పౌరసత్వాన్ని కోల్పోతాడు. అయితే, అటువంటి పిల్లవాడు పద్దెనిమిది సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు, భారత పౌరసత్వాన్ని తిరిగి పొందవచ్చు.

**2. ముగింపు లేదా తొలగించుట ద్వారా..**

❍ ఒక భారతీయ పౌరుడు స్వచ్ఛందంగా (ఉద్దేశపూర్వకంగా, తెలిసి, ఒత్తిడి, అనవసరమైన ప్రభావం లేదా బలవంతం లేకుండా) మరొక దేశం యొక్క పౌరసత్వాన్ని పొందినప్పుడు, అతని భారతీయ పౌరసత్వం స్వయంచాలకంగా రద్దు చేయబడుతుంది. అయితే, భారతదేశం నిమగ్నమైన యుద్ధ సమయంలో ఈ నిబంధన వర్తించదు.

**3.బలవంతంగా రద్దు చేయడం :**

❍ కేంద్ర ప్రభుత్వం భారత పౌరసత్వాన్ని తప్పనిసరిగా రద్దు చేస్తుంది, ఒకవేళ (1) పౌరుడు మోసం ద్వారా పౌరసత్వం పొందటం (2) పౌరుడు భారత రాజ్యాంగానికి విధేయత చూపకపోవటం, (3) పౌరుడు యుద్ధ సమయంలో శత్రువుతో చట్టవిరుద్ధంగా వ్యాపారంయటం, లేదా కమ్యూనికేట్ చేయటం (4) పౌరుడు, నమోదు లేదా పౌరసత్వం పొందిన ఐదు సంవత్సరాలలోపు, ఏ దేశంలోనైనా రెండు సంవత్సరాలు ఖైదు చేయబడటం మరియు (5) పౌరుడు సాధారణంగా ఏడు సంవత్సరాలు నిరంతరం భారతదేశం వెలుపల నివసించటం.

**ఏక పౌరత్వం లక్షణం - భారత దేశం :**

❍ భారత రాజ్యాంగం సమాఖ్య అయినప్పటికీ, ద్వంద్వ రాజకీయ వ్యవస్థను (కేంద్రం మరియు రాష్ట్రాలు) కలిగినప్పటికీ, ఇది ఒకే పౌరసత్వాన్ని, అంటే భారత పౌరసత్వాన్ని మాత్రమే అందిస్తుంది.

❍ భారతదేశంలోని పౌరులు యూనియన్‌కు మాత్రమే విధేయత చూపాలి. ప్రత్యేక రాష్ట్ర పౌరసత్వం లేదు. మరోవైపు, యూఎస్ఏ, స్విట్జర్లాండ్ వంటి ఇతర సమాఖ్య రాష్ట్రాలు ద్వంద్వ పౌరసత్వ వ్యవస్థను స్వీకరించాయి.

❍ యూఎస్ఏలో, ప్రతి వ్యక్తి యూఎస్ఏ పౌరుడే కాదు, అతను ఏ రాష్ట్రానికి చెందినవాడో ఆ రాష్ట్రానికి చెందిన పౌరుడు కూడా. అందువల్ల, అతను రెండింటికీ విధేయత చూపుతాడు మరియు ద్వంద్వ హక్కులను పొందుతాడు-ఒకటి జాతీయ ప్రభుత్వం మరియు మరొకటి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రదానం చేయబడుతుంది.

**పౌరసత్వం గురించి వివరించే నిబంధనలు :**

❍ **ఆర్టికల్ 5:** రాజ్యాంగం ప్రారంభ సమయానికి భారత పౌరుడు ఎవరు, 26 జనవరి 1950 నాటికి భారత దేశంలో నివాసం (డొమిసైల్) కలిగి ఉండి,

1. భారతదేశంలో పుట్టినవారు లేదా
2. తల్లిదండ్రులలో ఒకరు భారతదేశంలో పుట్టినవారు లేదా 3. 26 జనవరి 1950కి ముందు కనీసం 5 సంవత్సరాలు భారతదేశంలో నివసించినవారు - పౌరులుగా పరిగణించబడతారు.

❍ **ఆర్టికల్ 6:** పాకిస్తాన్ నుండి భారతదేశానికి వలస వచ్చినవారి పౌరసత్వం.

⌘ 19 జూలై 1948కి ముందు వచ్చినవారు - పుట్టుక ఆధారంగా - నిరంతర నివాసం ఉండే పౌరులు.

⌘ 19 జూలై 1948 తర్వాత వచ్చినవారు - ప్రభుత్వ అధికారుల వద్ద నమోదు చేయించాలి.

⌘ ఉదాహరణ : డా. మన్మోహన్ సింగ్ ,L.K. అద్వానీ

**ఆర్టికల్ 7:** పాకిస్తాన్‌కు వలస వెళ్లినవారు భారత పౌరులు కారు.

❍ 1947 మార్చి 1 తర్వాత భారత దేశము నుండి పాకిస్తాన్ కి వలస వెళ్ళిన వారు భారతీయులుగా పరిగణించబడరు, కాని తిరిగి రిజిస్ట్రేషన్ ద్వారా భారత భూభాగం లోకి ప్రవేశిస్తే వారికి పౌరసత్వం లభిస్తుంది. కానీ తిరిగి శాశ్వత నివాసం కోసం అనుమతి తీసుకొని వచ్చి, నమోదు చేసుకుంటే - పౌరసత్వం తిరిగి పొందవచ్చు.

**ఆర్టికల్ 8:** విదేశాల్లో నివసిస్తున్న భారతీయ మూలం కలిగిన వారు, తల్లిదండ్రులు లేదా ముత్తాతలు భారత దేశంలో పుట్టి ఉంటే, భారత రాయబార కార్యాలయంలో నమోదు చేసుకొని పౌరులవుతారు.

**ఆర్టికల్ 9:** స్వచ్ఛందంగా విదేశీ పౌరసత్వం పొందిన వారు - భారత పౌరులు కారు.

**ఆర్టికల్ 10:** ఈ ఆర్టికల్స్ ప్రకారం పౌరులు పార్లమెంట్ చట్టం ప్రకారం పౌరసత్వాన్ని కొనసాగిస్తారు.

**ఆర్టికల్ 11:** పౌరసత్వం పొందడం లేదా కోల్పోవడం గురించి చట్టం చేయడానికి పార్లమెంట్‌కు అధికారం ఉంటుంది. ఇదే ఆధారంగా 1955 పౌరసత్వ చట్టం ఏర్పడింది.






సత్య ఇర్గదిండ్ల
SATYA SIR APP
9177323403

**రచనలకు ఆహ్వానం**

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# ఏకాగ్రత
## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి....)

**1. వలస అనేది ఈ క్రింది వానిలో ఉంటుంది.**
1. మానవులు 2. జంతువులు
3. పక్షులు
4. సముద్రజీవరాసులు
ఎ. 1 మాత్రమే బి. 2,3 మాత్రమే
సి. 1,2 మాత్రమే డి. 1,2,3,4

**2. వలసలను ప్రభావితం చేసే అంశాలను ఎన్ని రకాలుగా చెప్పవచ్చు?**
ఎ. 2 బి. 3
సి. 4 డి. 5

**3. వలసల ప్రభావితం గూర్చి వివరించిన వారిలో ప్రముఖులు ఎవరు?**
ఎ.లూయిస్ బి.వీక్ లీ
సి. లీ డి. పైవన్నీ

**4. క్రింది వాటిలో వలసలను ప్రోత్సహించే అంశాలు ఏవి?**
ఎ. మూలస్థానానికి నగరాలు దగ్గరగా ఉండటం
బి. గమ్యస్థానంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండటం.
సి. గమ్యస్థానంలో సహాయం చేసే బంధువులు, స్నేహితులు ఉండటం.
డి. పైవన్నీ

**5. వలసలకు గల కారణాలను స్థూలంగా ఎన్ని విధాలుగా చెప్పవచ్చు?**
ఎ. 2 బి. 3
సి. 4 డి. 5

**6. వలసలకు ప్రధాన కారణం ఏది?**
ఎ. ఆర్థిక కారణాలు
బి. భౌగోళిక కారణాలు సి. జనాభా
డి. రాజకీయ పరిస్థితి

**7. వలసలలో ప్రధానంగా దీనిపాత్ర ఎక్కువ?**
ఎ. స్త్రీలలో కంటే పురుషులలో ఎక్కువ
బి. పట్టణాలలో కంటే గ్రామాలలో ఎక్కువ
సి. ఉన్నత వర్గాల కంటే అట్టడుగు వర్గాలలో ఎక్కువ
డి. పైవన్నీ

**8. వలసలలో ఆర్థికేతర కారణాలలో ప్రధానమైనవి ఏవి?**
1. భౌగోళిక కారణాలు 2. జనాభా వృద్ధి
3. సాంఘిక కారణాలు
4. సాంస్కృతిక కారణాలు
5. రాజకీయ కారణాలు
ఎ. 1,2 బి. 3,4
సి. 1,2,3,4 డి. 1,2,3,4,5

**9. కరువులు, కాటకాలు, వరదలు, భూకంపాలు మొదలగు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ఏర్పడే దుర్భిక్ష వలసకు గల కారణాలు ఏవి?**
ఎ. సాంఘిక కారణాలు
బి. రాజకీయ కారణాలు
సి. భౌగోళిక కారణాలు
డి. పైవన్నీ

**10. విద్య, వివాహం, కులం, మతం, జాతి మొదలగునవి ఏ రకమైన వలసల కారణాల క్రిందకు వస్తాయి?**
ఎ. జనాభా బి. సాంఘిక
సి. సాంస్కృతిక డి. బి & సి

**11. గ్రామీణ ప్రాంత వలసలకు కారణాలు ఏవి?**
ఎ. కులపరమైన సంఘర్షణలు
బి. మతపరమైన సంఘర్షణలు
సి. గ్రామీణ రాజకీయ అస్థిరత
డి. పైవన్నీ

**12. ఈ క్రింది వాటిలో వలసలకు కారణం కానిది ఏది?**
ఎ. జనాభా పెరుగుదల
బి. ఆర్థిక వైవిధ్యం
సి. సాంఘిక అశాంతి
డి. అధిక ఆదాయ వనరులు



## వలస - నష్టాలు

**13. వీక్ లీ ఆర్థిక వేత్త ప్రకారం క్రింది వాటిలో వలస ప్రభావం చూపేవి ఏవి?**
ఎ. గమ్యస్థానంలో అధిక ఉపాధి, అధిక ఆదాయం, అధిక జీవన ప్రమాణం
బి. మూలస్థానంలో అల్ప ఉపాధి, అల్ప ఆదాయం, అల్ప జీవన ప్రమాణం
సి. దళారీ వ్యవస్థ
డి. పైవన్నీ

**14. వలసలు అనేవి**
ఎ. జాతీయంగా ఉంటాయి
బి. అంతర్జాతీయంగా ఉంటాయి
సి. స్థానికంగాఉంటాయి
డి. పైవన్నీ

**15. క్రింది వానిలో వలసలకు కారణాలు ఏవి?**
ఎ.వివిధ సంస్కృతుల మధ్య అసమతౌల్యత
బి. వివిధ ప్రాంతాల మధ్య సౌకర్యాల వైవిధ్యం
సి. సామాజిక అస్థిరత
డి. పైవన్నీ

**16. ఒక భౌగోళిక యూనిట్‌కు మరొక భౌగోళిక యూనిట్‌కు మధ్య జరిగే గమనాన్ని వలస అని నిర్వచించినది ఎవరు?**
ఎ. యుఎన్‌ఓ బహుభాషా నిఘంటువు
బి. బోగే
సి. వీక్ లీ డి. లీ

**17. వలసలు, సామాజిక వ్యవస్థలు అనేవి**
ఎ. పరస్పర వ్యతిరేఖం
బి. పరస్పర ఆధారం సి. రెండూ ఒకటే
డి. ఏదీకాదు

**18. 1947 దేశ విభజన సమయంలో జరిగిన వలసను ఏమంటారు?**
ఎ. రాష్ట్రాల మధ్య వలస బి. జాతీయ వలస
సి. అంతర్జాతీయ వలస డి. స్థానిక వలస

**19. ప్రకృతి వైపరీత్యాల, వాతావరణంలో మార్పు వలన జరిగే వలసలకు గల కారణం ఏది?**
ఎ. రాజకీయ పరిస్థితి
బి. ఆర్థిక కారణాలు
సి. భౌగోళిక కారణాలు
డి. పైవన్నీ

**20. వలసలకు గల కారణాలను స్థూలంగా ఏ విధంగా వర్గీకరించవచ్చు?**
ఎ. ఆర్థిక, ఆర్థికేతర కారణాలు
బి. ఆర్థిక, రాజకీయ కారణాలు
సి. సాంఘిక, సాంస్కృతిక కారణాలు
డి. ఆర్థిక, సామాజిక కారణాలు

**21. క్రిందివానిలో వలసలకు గల కారణాలు ఏవి?**
ఎ. మూలస్థానంలో సౌకర్యాల కొరత
బి. మూలస్థానంలో ఉపాధికొరత
సి. గమ్యస్థానంలో అధిక వేతనాలు
డి. పైవన్నీ

**22. వలసల ప్రభావం గూర్చి వివరించిన విక్ లీ**
ఎ. భౌగోళిక శాస్త్రవేత్త
బి. ఆర్థిక వేత్త
సి. తత్వవేత్త డి. రచయిత

**23. వలసకు గల ఆర్థికేతర కారణాలు ఏవి?**
ఎ. భౌగోళిక కారణాలు
బి. సాంఘిక కారణాలు
సి. సాంస్కృతిక కారణాలు
డి. పైవన్నీ

**24. వలసలు అనేవి**
ఎ. జాతీయ వలసల కంటే అంతర్జాతీయ వలసలు ఎక్కువ
బి. బాహ్య వలసల కంటే అంతర్గత వలసలు ఎక్కువ.
సి. అన్ని వలసలు దాదాపు సమానం
డి. ఏదీకాదు

**25. అంతర్జాతీయ వలసలో ప్రమాదమైనది ఏది?**
ఎ. ఆదాయ అసమానతలు బి. అసౌకర్యాలు
సి. దళారీవ్యవస్థ డి. అసహనం

**26. ఒక సం. కాలంలో ఒక ప్రాంతంలో 1000 మంది జనాభాకు వలస వచ్చినవారు వలస వెళ్ళిన వారి సంఖ్యను ఏమంటారు?**
ఎ. వలసరేటు బి. నికర వలస రేటు
సి. బాహ్య వలస రేటు డి. ఎ & బి

**27. వలస చట్టాలు/సూత్రాలలో ప్రముఖులలో ప్రథమ వ్యక్తి ఎవరు?**
ఎ. రావెన్ స్టిన్ బి. టి. తొడారో
సి. లూయిస్ డి.జెలిన్ స్కి

**28. ఈ క్రింది వారిలో ఎవరు వలస నమూనాలను రూపొందించారు?**
ఎ. రావెన్ స్టిన్ బి. లూయిస్ & ఫుల్
సి. జెలిన్ స్కీ డి. పై అందరూ

**29. రావెన్ స్టెయిన్ ఏ దేశానికి చెందిన భౌగోళిక శాస్త్రవేత్త?**
ఎ. అమెరికా బి. బ్రిటన్
సి. జర్మనీ డి. ఆస్ట్రేలియా

**30. రావెన్ స్టెయిన్ ఏ అంశాలను ఆధారంగా తీసుకొని వలస సూత్రాలను రూపొందించారు?**
ఎ. ప్రేరణ బి. దూరం
సి. కూర్పు డి. పైవన్నీ

**31. ఒక భౌగోళిక యూనిట్‌కు మరొక భౌగోళిక యూనిట్‌కు మధ్య జరిగే గమనాన్ని ఏమంటారు?**
ఎ. వలస బి. వలస రేటు
సి. నికర వలస డి. అంతర వలస

**32. రావెన్ స్టెయిన్ ఎన్ని వలస సూత్రాలను రూపొందించారు?**
ఎ. 8 బి. 9
సి. 10 డి. 11

**33. వలస నమూనాను జెలిన్ స్కి ఎన్ని దశలలో సూచించారు?**
ఎ. 2 బి. 3
సి. 4 డి. 5

**జవాబులు :**
1)డి, 2)ఎ, 3)బి, 4)డి, 5)ఎ, 6)ఎ, 7)డి, 8)డి, 9)సి, 10)డి, 11)డి, 12)డి, 13)డి, 14)డి, 15)డి, 16)ఎ, 17)బి, 18)సి, 19)సి, 20)ఎ, 21)డి, 22)బి, 23)డి, 24)బి, 25)సి 26)ఎ, 27)ఎ, 28)డి, 29)ఎ, 30)డి, 31)ఎ, 32)డి, 33)సి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

### 2,570 జూనియర్ ఇంజనీర్ ఖాళీలు భర్తీ

2,570 జూనియర్ ఇంజనీర్, డిపో మెటీరియల్ సూపరింటెండెంట్, కెమికల్ అండ్ మెటలర్జికల్ అసిస్టెంట్ ఖాళీలు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు ఆర్ఆర్‌బీ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 31, 2025వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. అహ్మదాబాద్, అజ్మీర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీగఢ్, చెన్నై, గువాహటి, గోరఖ్‌పూర్, జమ్ము, శ్రీనగర్, కోల్‌కతా, మాల్డా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం.. ఆర్ఆర్‌బీ రీజియన్లలో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. అయితే ఇందుకు సంబంధించిన వివరణాత్మక నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుంది. అందులో అర్హతలు, దరఖాస్తు విధానం, విభాగాల వారీగా ఖాళీలు, రిజిస్ట్రేషన్ ఫీజు, ఎంపిక విధానం, సిలబస్, రాత పరీక్ష తేదీలు వంటి ఇతర పూర్తి సమాచారం తెలుసుకోవచ్చు. తాజాగా ఇందుకు సంబంధించిన షార్ట్ నోటీసును ఆర్ఆర్‌బీ విడుదల చేసింది. ఇందులో ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయోపరిమితి జనవరి 1, 2026 నాటికి 18 నుంచి 33 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొంది. ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు ప్రక్రియ అక్టోబర్ 31, 2025 నుంచి ప్రారంభమవుతుంది. నవంబర్ 30, 2025వ తేదీ వరకు దరఖాస్తు విధానం కొనసాగుతుంది. ఎంపికైతే వారికి నెలకు రూ.35,400 నుంచి ప్రారంభ వేతనం ఉంటుంది. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్ https://rrbsecunderabad.gov.in/లో చెక్ చేసుకోవచ్చు.

UGC NET
APPSC/ TSPSC DL,JL
Exams Special

# తెలుగు మాండలిక విజ్ఞానం

సాధన ప్రశ్నలు

(గత వారం తరువాయి...)

**36. వచ్చిండు, తెచ్చిండు, ఇచ్చిండు వంటి పదాలు కనబడే మాండలికం ఏది?**
1) పూర్వమండలం 2) మధ్య మండలం
3) ఉత్తర మండలం 4) దక్షిణ మండలం

**37. 'పకాలి' (గంజి అన్నం) అనే పదం ఈ మాండలిక పదం**
1) పూర్వమండలం 2) మధ్య మండలం
3) ఉత్తర మండలం 4) దక్షిణ మండలం

**38. ఒకే భాషలో గల ప్రజల వ్యవహారాల్లో వ్యత్యాసాలను ఇలా అంటారు?**
1) మాండలికం 2) అర్థ విపరిణామం
3) ధ్వని విపరిణామం 4) లోక వ్యవహారం

**39. ఎక్కువమంది ప్రజలకు సమ్మతంగా ఉండి ప్రత్యేకమైన భాషోచ్చారణకు గల పేరు**
1) ప్రామాణిక భాష
2) మాండలిక భాష
3) న్యూన ప్రామాణిక భాష
4) వర్గ మాండలిక భాష

**40. క్రిందివాటిలో సత్యప్రవచనంను గుర్తించండి.**
1) మధ్యాంధ్ర మండలాన్ని మిశ్రవ్యవహార మండలమని అంటారు.
2) ప్రతీమాట వాడుకలోనూ మిగిలిన మూడు మండలాల్లో ఏదో ఒకదానితో కలవడం మధ్యాంధ్ర మాండలికం విలక్షణత.
3) డైలెక్ట్ అనే ఆంగ్ల పదానికి సమానార్థక తెలుగుపదం మాండలికం.
4) పైవన్నీ సరైనవే

**41. క్రిందివాటిలో సత్యప్రవచనాన్ని గుర్తించండి**
1) మాండలిక కోశ నిర్మాత మరుపూరి కోదండరామిరెడ్డి.
2) మరుపూరి కోదండరామిరెడ్డి మాండలిక పరిశోధక జ్ఞాని.
3) జనం ప్రధానంగా వృత్తిపై ఆధారపడతారు కనుక వృత్తిమాండలికాలు ప్రసిద్ధి చెందాయి.
4) పైవన్నీ సరైనవే


**42. క్రిందివాటిలో సత్యప్రవచనంను గుర్తించండి**
1) విద్యాభివృద్ధి మాండలిక భేదాలను తగ్గిస్తుంది
2) విద్యాద్వారా ప్రామాణిక భాషావ్యాప్తి పెరుగుతుంది కనుక
3) 1, 2 రెండూ సరైనవే
4) 1, 2 రెండూ సరైనవి కావు

**43. క్రిందివాటిలో సత్యప్రవచనంను గుర్తించండి**
1) వృత్తి పదకోశాలు తెలుగుకు మాత్రమే పరిమితం
2) ఇవి తెలుగులో మాత్రమే ఉన్నాయి కాబట్టి
3) 'గునాదరం' అనునది రాయలసీమ మాండలిక పదం
4) తెలుగు మాండలిక పరిశోధనలో ఆద్యుడు తూమాటి దొణప్ప

**44. క్రిందివాటిలో అసత్యప్రవచనంను గుర్తించండి**
1) ప్రతీ భాషలోనూ కుల మాండలికాలు ఉండడం మాండలికాల లక్షణం
2) రాయలసీమ, కోస్తా మాండలికాల్లో పరస్పరం ఆదాన ప్రదానాలు కనిపిస్తాయి
3) ఎందుకంటే ఈ రెండు ప్రాంతాల మధ్య భౌగోళిక సంబంధం ఉంది కనుక
4) ఒక భాషలోని పదజాలం ఆ భాష మాట్లాడే వాళ్ళ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది

**45. భద్రిరాజు కృష్ణమూర్తి గారి సంపాదకత్వంలో వచ్చిన మాండలిక వృత్తి పదకోశాలు**
1) చేనేత వృత్తి పదకోశం
2) వ్యవసాయ వృత్తి పదకోశం
3) 1 , 2 4) 2 మాత్రమే

**46. చెప్పులను ఏ మాండలికంలో 'మెట్లు' అంటారు?**




1) పూర్వమండలం 2) మధ్య మండలం
3) ఉత్తర మండలం 4) దక్షిణ మండలం

**47. క్రిందివాటిలో ఏది భిన్నమైనది?**
1) మదుం 2) పూడిసిందు
3) భోగట్టా 4) నక్కు

**48. క్రిందివాటిలో సరైన అంశాన్ని గుర్తించండి**
1) మాండలికాల సరిహద్దులను గుర్తించడానికి 'మాండలిక పటాలు' ఉపయోగపడతాయి
2) ధ్వనులను ప్రధానంగా చేసుకొని గీచిన పటాలను 'ఫొనెటిక్ అట్లాసు' అంటారు
3) మాండలిక పటాలలో ప్రధానంగా కనిపించేవి 'వ్యవహార విభజన రేఖలు'.
4) పైవన్నీ సరైనవే

**49. 'మండలం' అనేది ఏ భాషాపదం?**
1) కన్నడ 2) ఉర్దూ
3) సంస్కృతం 4) మరాఠీ

**50. క్రిందివాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి**
1) మండలము అనగా అర్థం 'దేశ భాగము'
2) ఒక జాతి ప్రజలను కానీ, సంఘాన్ని కానీ మండలం అంటారు
3) జిల్లా, రాశి, సమూహం, గుంపు అనేవి మండలానికి పర్యాయ పదాలు
4) పైవన్నీ సరైనవే

**51. మాండలికాన్ని 'మాండలిక భాష' అని వ్యవహరించినవారు ఎవరు?**
1) భద్రిరాజు కృష్ణమూర్తి
2) వేదం వేంకటరాయ శాస్త్రి
3) లంకసాని చక్రధరరావు
4) చిలుకూరి నారాయణరావు

**52. మాండలిక భాష కు పర్యాయ పదాలను గుర్తించండి**
1) ఉపభాష 2) ప్రాదేశిక భాష
3) ప్రాంతీయ భాష 4) 1, 2 , 3

**53. మాండలికాల వల్ల ప్రయోజనాలేవి?**
1) మాండలికాలు భాషకు సజీవ చిహ్నాలు.
2) భాషా స్వరూపాన్నీ, భాషా చరిత్రనూ మాండలికాలు వల్ల తెలుసుకోవచ్చు
3) మాండలికాలు భాషకు సౌందర్యాన్ని, వైవిధ్యాన్ని పెంపొందిస్తాయి
4) పైవన్నీ సరైనవే

**54. ప్రజల మధ్య వ్యవహార ప్రాభల్యం సన్నగిల్లడం వల్ల ఏర్పడే మాండలికాలు**
1) సామాజిక మాండలికాలు
2) చారిత్రక మాండలికాలు
3) ప్రాంతీయ మాండలికాలు
4) జీవశాస్త్రానుసార మాండలికాలు

**55. ఈ మాండలికాలను 'స్థల మాండలికాలు' అంటారు**
1) సామాజిక మాండలికాలు
2) ప్రాంతీయ మాండలికాలు
3) చారిత్రక మాండలికాలు
4) జీవశాస్త్రీయ మండలికాలు

**56. వ్యక్తులు పుట్టి పెరిగిన ప్రాంతాల ఆధారంగా ఏర్పడిన మాండలికాలు**
1) సామాజిక మాండలికాలు
2) ప్రాంతీయ మాండలికాలు
3) చారిత్రక మాండలికాలు
4) జీవశాస్త్రీయ మాండలికాలు

**57. వర్గ మాండలికం, కుల/వర్ణ మాండలికం, వైయుక్తిక మాండలికం అనేవి ఈ మాండలికం పరిధిలోకి వస్తాయి**
1) సామాజిక మాండలికాలు
2) ప్రాంతీయ మాండలికాలు
3) చారిత్రక మాండలికాలు
4) జీవశాస్త్రీయ మాండలికాలు

**58. క్రిందివాటిలో సత్యప్రవచనంను గుర్తించండి**
1) భారతదేశంలో మాత్రమే కులమాండలికాలు ఉన్నాయి.
2) ప్రపంచంలో ఏ ఇతర భాషలో కూడా కులమాండలికాలు లేవు
3) 1,2 రెండూ సరైనవే
4) రెండూ సరికావు

**59. 'త్రాసు' పదం ఇక్కడ కనిపిస్తుంది**
1) నన్నయ భారతంలో
2) తిక్కన భారతంలో
3) ఎఱ్ఱన భారతంలో
4) మారన మార్కండేయ పురాణం

**60. త్రాసు పదానికి మరోరూపం 'తరాజు'. ఈ తరాజు పదం ఈ మండలంలో కనిపిస్తుంది**
1) ఉత్తర మండలంలో
2) పూర్వ మండలంలో
3) దక్షిణ మండలంలో
4) మధ్య మండలంలో

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 36)3 | 37)1 | 38)1 | 39)1 | 40)4 |
| 41)4 | 42)3 | 43)3 | 44)1 | 45)3 |
| 46)4 | 47)2 | 48)4 | 49)3 | 50)4 |
| 51)2 | 52)4 | | | |
| 53)4 | 54)3 | | | |
| 55)2 | 56)2 | | | |
| 57)1 | 58)3 | | | |
| 59)2 | 60)2 | | | |



నుమన్ సేపాన, M.A,B.Ed
విషయ నిపుణులు
శ్రీకాకుళం జిల్లా

## ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైంటేబుల్ -2026

ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి, సెకండ్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి రోజు లాంగ్వేజ్ పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు జరుగుతాయి. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ప్రారంభమై 10వ తేదీతో ముగుస్తాయి.

**ఏపీ ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షల షెడ్యూల్ 2026**

ఫిబ్రవరి 23న లాంగ్వేజ్ పేపర్ 1
ఫిబ్రవరి 25న ఇంగ్లీష్ పేపర్ 1
ఫిబ్రవరి 27న హిస్టరీ పేపర్ 1
మార్చి 2న మ్యాథ్స్ పేపర్ 1
మార్చి 5న బయాలజి పేపర్ 1
మార్చి 7న ఎకనామిక్స్ పేపర్ 1
మార్చి 10న ఫిజిక్స్ పేపర్ 1
మార్చి 12న కామర్స్ పేపర్ 1



మార్చి 14న సివిక్స్ పేపర్ 1
మార్చి 17న కెమిస్ట్రీ పేపర్ 1
మార్చి 20న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ / లాజిక్ 1 పరీక్ష
మార్చి 24న మోడ్రన్ లాంగ్వేజ్ / జియోగ్రఫీ 1

**ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల షెడ్యూల్ 2026**

ఫిబ్రవరి 24న లాంగ్వేజ్ పేపర్ 2
ఫిబ్రవరి 26న ఇంగ్లీష్ పేపర్ 2
ఫిబ్రవరి 28న హిస్టరీ / బోటనీ పేపర్ 2
మార్చి 3న మ్యాథ్స్ పేపర్ 2 ఎ / సివిక్స్ 2
మార్చి 6న జువాలజి 2 / ఎకనామిక్స్ 2
మార్చి 9న మ్యాథ్స్ పేపర్ 2 బి
మార్చి 11న ఫిజిక్స్ / కామర్స్ / సోషియాలజీ / మ్యూజిక్ 2
మార్చి 13న ఫిజిక్స్ 2
మార్చి 16న మోడ్రన్ లాంగ్వేజ్ / జియోగ్రఫీ 2
మార్చి 18న కెమిస్ట్రీ 2
మార్చి 23న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ / లాజిక్ 2

APPSC,TGPSC
UPSC CIVIL SERVICES
EXAMS SPECIAL

# భారత దేశంలో స్థానిక ప్రభుత్వాలు

**భారత దేశంలో స్థానిక ప్రభుత్వాలు**
(Local Governments in India)

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం దేశ ప్రజలం దరికి చట్టబద్ధమైన పాలనను అందించేందుకు గాను రాజ్యాంగాన్ని నిర్మించుకొని గత ఏడు దశాబ్దాలుగా చేస్తున్న కృషి ప్రపంచ ప్రజాస్వామ్యానికే తలమానికగా ఉన్నదనటంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా కీర్తించబడుతున్న భారత్ తన పరిపాలనలో గ్రామీణ, అణగారిన వర్గాలకు మొదటి ప్రాధాన్యతనివ్వడం హర్షించదగ్గ విషయం.

బ్రిటిష్ వలస పాలన కాలంలో మొదలైన చట్ట బద్ధమైన పాలన, ఎన్నికల ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్ను కొనే విధానం, మెజారిటీ ప్రజల తీర్పు మేరకే ప్రభుత్వాల ఏర్పాటు, అధికార మార్పిడి శాంతియుతంగా జరగడం వంటి అంశాలు భారత పరిపాలన వ్యవస్థలో అత్యున్నత మైనవిగా పరిగణించబడతాయి. వలస పాలకులు రూపొందించిన చట్టాలు స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగం కావడం వల్ల ఆధునిక పరిపాలనకు అంకురార్పణ జరిగింది. భారతదేశ చరిత్రలో ప్రాచీన కాలం నుండే గ్రామ పరిపాలనకు సంబంధించిన అంశాల స్వభావాన్ని బట్టి చూస్తే గ్రామాలు చిన్న చిన్న రిపబ్లిక్కులుగా కొనసాగాయని తెలుస్తున్నది. వేద నాగరికత గ్రామీణ నాగరికత అయినందున వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలకు అధిక ప్రాధాన్యతనివ్వడం జరిగింది. కౌటిల్యుని అర్థశాస్త్రంలో గ్రామ పరిపాలనకు సంబంధించిన అంశాలను పేర్కొనడమే కాకుండా మెగస్తనీస్ ఇండికాలో స్థానిక సంస్థలకు సంబంధించిన నిర్మాణం, విధుల గురించి స్పష్టంగా వివరించడం జరిగింది.

చోళుల కాలంలో గ్రామీణ సమాజం స్వయం పాలనతో స్వయం సమృద్ధిని కలిగి ఉండేవి. అన్ని కులాల ప్రజలు నివసించే గ్రామాలను "ఉర్" అని పిలిచేవారు (నేటికి గ్రామీణ ప్రాంతాలలో గ్రామాన్ని ఊరు అని పిలుస్తారు) గ్రామంలో పన్ను చెల్లించే వారందరూ ఇందులో సభ్యులుగా ఉండేవారు. ఒకటవ పరాంతకుడు వేయించిన ఉత్తర మేరూరు శాసనం చోళుల కాలం నాటి గ్రామీణ స్వపరిపాలనకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని అందించింది. గ్రామ ప్రజలకు వివిధ సేవలు అందించేందుకు గాను "వారియర్‌లుగా పిలువబడే గ్రామ కమిటీలు ఉండేవి.

సిందూ నాగరికత కాలం నుండి బ్రిటీష్ వలస పాలకులు భారతదేశంలోకి రావడానికి ముందు దేశంలో పాలనా వ్యవస్థ వంశ పారంపర్య రాచరికం, సాంప్రదాయ పద్ధతులు, కుల రాజకీయాలు, ముఠా సంస్థలు గిరిజన పెద్ద వంటి రూపాలలో కొనసాగేది. ప్రజలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఆచారాలు, కట్టుబాట్లు గత చరిత్ర ఆధారంగా చూసేవారు. ఒకే నేరానికి కులస్థాయిని బట్టి శిక్షలుండేవి. వర్ణవ్యవస్థలో ముందు వరుసలో వున్న బ్రాహ్మణ, క్షత్రియ వర్ణాలు పరిపాలనలో క్రియాశీలపాత్ర పోషించడం జరిగేది.

బ్రిటీష్ వలసపాలకులు దేశంలో కుల పంచాయతీ వ్యవస్థను రద్దుచేసి చట్టబద్ధమైన పాలనకు పునాదులు వేయడం జరిగింది. కుల, మత, వర్గ వివక్షతకు తావులేకుండా ప్రజలందరికీ సమాన న్యాయం అందించడం, వ్యక్తియొక్క సామాజిక అంతస్తు అనేది కులం ఆధారంగా కాకుండా తను జీవిత కాలంలో ఆర్జించిన నైపుణ్యాల ఆధారంగా గుర్తించడం, వర్ణవ్యవస్థ వల్ల అంటరాని కులాలుగా ముద్రవేయబడ్డ దళితులకు విద్యను అందించి వారి సామాజిక అంతస్తును పెంచడం వంటి ఆధునిక భావనలు వెలుగులోకి రావడం జరిగింది.

1870లో నాటి వైస్రాయ్ లార్డ్ మేయో బ్రిటీష్ పాలనకు పరిపాలన, ఆర్థిక అంశాల పరంగా కొంత వెసులుబాటును కల్పించేందుకు గాను మొట్టమొదటి సారిగా వికేంద్రీకరణ విధానాన్ని అవలంబించడం జరిగింది.

అనంతరం 1882లో లార్డ్ రిప్పన్ స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు గాను విప్లవాత్మకమైన మార్పులు తెచ్చినందున రిప్పన్‌ను "భారతదేశ స్థానిక ప్రభుత్వాల పితామహుడు అని పిలవడం జరుగుతోంది. అంతేకాకుండా 1882 తీర్మానాన్ని "స్థానిక సంస్థల మాగ్నా కార్టా" గా కూడా పరిగణిస్తారు.

రిప్పన్ సిఫార్సులకు అనుగుణంగా 1884లో రూపొందించిన స్థానిక సంస్థల తీర్మానాన్ని అనుసరించి గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీలు, తాలుకా స్థాయిలో తాలుకా బోర్డులను, జిల్లా స్థాయిలో జిల్లా బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సంస్థలలో సభ్యుల ఎంపికకు సంబంధించి నిష్పక్షపాత ఎన్నికల విధానాన్ని అవలంబించడం అనేది పంచాయతీరాజ్ వ్యవస్థ పరిణామ క్రమంలో ప్రధాన మైలురాయిగా పరిగ ణించవచ్చు. స్థానిక పరిపాలనను ఒక రాజకీయ విద్యా విధానం లాగా భావించినందునే ప్రజలు ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో ప్రత్యక్షంగా పాల్గొనగలిగారు. నేడు పంచాయతీరాజ్ వ్యవస్థలో స్థానిక ప్రజలు ప్రజాస్వామిక వికేంద్రీకరణకు ప్రతిబింబమైన గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్లలో రాజకీయ భాగస్వామ్యాన్ని పొందగలుగుతున్నారు.



స్థానిక ప్రభుత్వాల పనితీరును సమీక్షించడానికి గాను 1907లో నియమించిన రాయల్ కమిషన్ (వికేంద్రికరణ కమిషన్) గ్రామ, తాలుకా, జిల్లా స్థాయి స్థానిక సంస్థలలో స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రాతినిద్యం ఎక్కువగా ఉండాలని సలహా ఇవ్వడం జరిగింది. మాంటేంగ్-చెమ్స్ఫర్డ్ సంస్కరణల (1919)లో భాగంగా స్థానిక సంస్థల పరిపాలనను రాష్ట్ర జాబితాలో చేర్చడం జరిగింది. అనంతరం 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా రాష్ట్రాలకు పూర్తి స్వాతంత్ర్యాన్ని కల్పించడం వల్ల స్థానిక సంస్థలను ప్రజాస్వామ్య పద్ధతిలో సంస్కరించ డానికి, వాటిని బలోపేతం చేయడానికి అవకాశం కలిగింది. బ్రిటీష్ పాలన ప్రజాస్వామ్య సూత్రాల ఆధారంగా కొనసాగినందున దీని ప్రభావం గ్రామీణ భారతావని పై ప్రత్యక్షంగా పడటం వల్ల ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులై తమను తాము పాలించుకునే మనోధైర్యాన్ని పొందగలిగారు.

స్వాతంత్ర్యానంతరం దేశంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ ఏర్పాటు జరగడం, రాజ్యాంగ బద్ధంగా ప్రజాస్వామిక సంస్థల ఏర్పాటుకు అవకాశం ఏర్పడటం వల్ల సహజంగానే ప్రజలు ప్రభుత్వాల ఏర్పాటులో ఎన్నికల ద్వారా పాల్గొనడం జరిగింది.

సమ్మిళిత ప్రజాస్వామ్యం (Inclusive Democracy) లో దేశంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రత్యక్షంగా భాగస్వాములు కావడం జరుగుతుంది. భారత దేశం ఎంచుకున్న ప్రజాస్వామ్య విధానం దేశంలో ఉన్న మెజారిటీ ప్రజలైన గ్రామీణుల అభ్యున్నతికి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యాన్ని ఇవ్వడం జరుగుతున్నది. అయితే దేశ రాజకీయాలలో ముఖ్యంగా స్థానిక రాజకీయాలలో స్థానిక ప్రజలు క్రియాశీల పాత్ర పోషించాలన్న ఉద్దేశంతో రాజ్యాంగంలోని నిబంధన 40 ప్రకారం ప్రభుత్వాలు, గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి వాటికి అవసరమైన అధికారాలను, నిధులను, విధులను అప్పగించి స్థానిక స్వయం పాలనను బలోపేతం చేయాలని పేర్కొనడం జరిగింది.

భారత రాజ్యాంగ నిర్మాణ కర్తలు భారత దేశాన్ని సంక్షేమ రాజ్యంగా (Welfare State) తీర్చిదిద్దే విధంగా అనేక రాజ్యాంగ నిబంధనలను రూపొందించారు. రాజ్యాంగం యొక్క మూలతత్వాన్ని ప్రతిబింబించే ప్రవేశికలో "భారత ప్రజలమైన మేము" అని పేర్కొనడం ద్వారా రాజ్యాంగానికి మూలం ప్రజలని తెలుస్తున్నది.

భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామిక, గణతంత్ర రాజ్యంగా పేర్కొనడం, పౌరులందరికి సాంఘీక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, సమాన అవకాశాలను, స్వేచ్ఛను కల్పించేందుకు ప్రభుత్వాలు పాటుపడతాయని ఆదేశా సూత్రాల అమలు ద్వారా అణగారిన బడుగు , బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తాయని అర్థమవుతున్నది.

వయోజన ఓటింగ్ ద్వారా నిర్ణీత కాలపరిమితిలో ఎన్నికలు జరిపి తద్వారా బాధ్యాతయుతమైన గల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే ప్రజాస్వామ్యం. మెజారిటీ సూత్రం ఆధారంగా కొనసాగే ప్రజాస్వామ్య ప్రక్రియలో అన్ని వర్గాలకు జనాభా నిష్పత్తి ప్రాతిపదికన ప్రాతినిధ్యాన్ని కల్పించేందుకు గాను రాజ్యాంగంలో ప్రత్యేక నిబంధనలను ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా సామాజిక, ఆర్థిక అసమానతలు లేని సమసమాజాన్ని స్థాపించే సామ్యవాద తరహా ప్రభుత్వ ఏర్పాటులో భాగంగా పంచవర్ష ప్రణాళికల రూపకల్పన, సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో ప్రధాన లబ్ధిదారులుగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలను గుర్తించడం జరుగుతున్నది.

ఆర్థిక న్యాయాన్ని కల్పించే ఉద్దేశంతో పేదరిక నిర్మూలన, సమానత్వ ప్రాతిపదికన సంపద పంపిణీ, (భూసంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ, ప్రాజెక్టుల నిర్మాణం) ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని స్థాపించేందుకుగాను అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నది. సాంఘీక న్యాయం ద్వారా కుల, మత, వర్గ, స్త్రీ, పురుష, అల్ప సంఖ్యాకులనే భేదం లేకుండా అందరికి సమాన హోదా కల్పించడం, సాంఘీకంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయటం జరుగుతున్నది. దీనికి గాను అంటరానితనాన్ని (నిబంధన 17) నిషేధించటం, రిజర్వేషన్ల ద్వారా అణగారిన వర్గాల సామాజిక అంతస్తును పెంచడం, సామాజిక అంతరాన్ని సూచించే విధంగా వున్న బిరుదులను, రాజభరణాలను రద్దు చేయడం (నిబంధన 18) జరిగింది.

భారత రాజ్యాంగం పౌరులందరికి కల్పించిన రాజకీయ న్యాయం ఆధారంగా సార్వత్రిక వయోజన ఓటుహక్కు ద్వారా రాజ్యవ్యవస్థ నిర్మాణ ప్రక్రియలో ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొనడానికి అవకాశం కలిగింది. ఇది పౌరులలో రాజకీయ చైతన్యం పెరగడానికి కారణమవడమే కాకుండా ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు ప్రేరణగా నిలిచింది. ప్రజాస్వామ్యం గ్రామీణ నిరుపేద లకు కూడా అందుబాటులో ఉండాలంటే స్థానిక సంస్థల ఏర్పాటే ఏకైక పరిష్కార మార్గమన్న అభిప్రాయం దేశవ్యాప్తంగా వెల్లడయ్యింది.

గ్రామీణ ప్రజానీకం స్వీయ భాగస్వామ్యంతో అభివృద్ధిని అనుభవించేందుకు రూపొందించిన వ్యవస్థే పంచాయతీరాజ్ స్థానిక సంస్థలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై పరిపాలనా భారాన్ని తగ్గించడంతో పాటు పాలనను ప్రజలకు మరింత చేరువ చేస్తూ ప్రజాభాగస్వామ్యంతో స్థానిక ప్రాంత అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతున్నది. వీటి ద్వారా భవిష్యత్ దేశ ప్రజాస్వామ్య రాజకీయాలకు అవసరమైన శిక్షణ అందడంతో పాటు స్థానిక నాయకత్వం బలోపేతం కావడం జరుగుతున్నది.

సమ్మిళిత ప్రజాస్వామ్య రాజకీయ, ఆర్థిక అధికారాల ఆధిపత్యాన్ని తొలగిస్తుందన్న సిద్ధాంతం ఆధారంగా ఆవిర్భవించిన స్థానిక సంస్థలు, గ్రామ స్వరాజ్యం ఏర్పాటుకు ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పనిచేసే వ్యవస్థ ఒక్క పంచాయతీరాజ్ వ్యవస్థ మాత్రమే. భారతదేశంలోని పంచాయతీ వ్యవస్థలో వివిధ ప్రతిబింబాలుగా నిలిచాయని చెప్పవచ్చు. ప్రజలకు దగ్గరగా ఉండడమే కాకుండా ప్రజల భాగస్వామ్యంతోపనిచేసే వ్యవస్థ ఒక పంచాయతీ రాజ్ వ్యవస్థ మాత్రమే. భారత దేశంలో పంచాయతీ వ్యవస్థ లో వివిధ స్థాయిలలో సుమారు 30 లక్షల మంది కి పైగా ప్రజా ప్రతినిధులు ఉండడం బహుశ ప్రపంచంలోనే అరుదైన విషయమని గమనించాలి. దేశానికి గ్రామలే పట్టుకొమ్మలు, భారతదేశం ఆత్మ గ్రామాలలో ఉందన్న మహాత్మాగాంధీ మాటలకు వాస్తవ రూపమే పంచాయతీరాజ్, గ్రామ్‌స్వరాజ్ ద్వారానే సాధ్య మవుతుంది. కాబట్టి ఇందులో స్థానిక ప్రజల రాజకీయ ప్రజాస్వామ్యం తప్పనిసరి.భారతదేశంలో మొట్టమొదటి గ్రామీణాభివృద్ధి పథకం అయిన సాముదాయక అభివృద్ధి కార్యక్రమాన్ని (Community Development Programme) 1952 అక్టోబర్ 2న ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత నివ్వడం జరిగింది.



**Dr. P. Harish,**
**Director**
**Perfect Academy, Hyderabad.**

# డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్.,

# జాగ్రఫీ





## భారతదేశం - నదులు

| వ.నెం. | ప్రాజెక్టు | నది | రాష్ట్రం | ప్రాముఖ్యత |
|---|---|---|---|---|
| 1. | తెహ్రీ డ్యాం | భగీరథి నది | ఉత్తరాఖండ్ | భారత్‌లో ఎత్తైన డ్యాం (260.5 మీ.) |
| 2. | బాక్రా నంగల్ | సట్లేజ్ నది | హిమాచల్ ప్రదేశ్ | భారత్‌లో 2వ ఎత్తైన డ్యాం (226 మీ.) |
| 3. | హీరాకుడ్ డ్యాం | మహానది | ఒడిస్సా | ప్రపంచంలోనే పొడవైన డ్యాం (4.8 కి.మీ) |
| 4. | నాగార్జున సాగర్ | కృష్ణానది | నల్గొండ (తెలంగాణ) | ప్రపంచంలోనే ఎత్తైన రాతి ప్రాజెక్ట్ (125 మీ.) |
| 5. | సర్దార్ సరోవర్ డ్యాం | నర్మదా నది | గుజరాత్ | ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహం (సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం 182 మీ.) |
| 6. | కోసి ప్రాజెక్ట్ | కోసి నది | బీహార్-నేపాల్ | అంతర్జాతీయ బహుళార్ధసాధక పథకం |
| 7. | బాబ్లీ ప్రాజెక్ట్ | గోదావరి నది | మహారాష్ట్ర | తెలంగాణా-మహారాష్ట్రలకు వివాదాస్పదమైనది |
| 8. | ఆల్మట్టి ప్రాజెక్ట్ | కృష్ణానది | కర్ణాటక | ఆంధ్ర-కర్ణాటక రాష్ట్రాలకు వివాదాస్పదమైనది |
| 9. | గంగాపూర్ డ్యాం | గోదావరి నది | మహారాష్ట్ర | గోదావరి నదిపై తొలి డ్యాం -1965 |
| 10. | ముళ్ళపెరియార్‌డ్యాం | ముళ్ళయార్ & పెరియార్ | కేరళ | తమిళనాడు-కేరళ రాష్ట్రాల మధ్య వివాదాస్పదమైనది. |
| 11. | ఇందిరా కాలువ | బియాస్ & సట్లేజ్ | రాజస్థాన్ | భారత్‌లో పొడవైన కాలువ -649 కి.మీ. |

### భారతదేశంలో ముఖ్యమైన ప్రాజెక్టులు

| వ.నెం. | ప్రాజెక్టులు | నది | రాష్ట్రాలు |
|---|---|---|---|
| 1. | నాప్తా జాక్రి | సట్లేజ్ | హిమాచల్ ప్రదేశ్ |
| 2. | సలాల్ | చీనాబ్ | జమ్ము-కాశ్మీర్ (జలవిద్యుత్) |
| 3. | దుల్ హస్తి | చీనాబ్ | జమ్ము-కాశ్మీర్ (జలవిద్యుత్) |
| 4. | బాగ్లీహార్ | చీనాబ్ | జమ్ము-కాశ్మీర్ (జలవిద్యుత్) |
| 5. | మెట్టూర్ | కావేరి | తమిళనాడు |
| 6. | కుందా ప్రాజెక్ట్ | కుందానది | తమిళనాడు |
| 7. | ఘటప్రభ | ఘటప్రభ | కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ |
| 8. | మలప్రభ | మలప్రభనది | కర్ణాటక |
| 9. | కబిని | కబిని నది | కర్ణాటక |
| 10. | కృష్ణరాజ్ సాగర్ | కావేరి | కర్ణాటక |
| 11. | తుంగభద్ర | తుంగభద్రనది | కర్ణాటక (బళ్ళారి) |
| 12. | బియాస్ | బియాస్ | పంజాబ్, హర్యానా, రాజస్థాన్ |
| 13. | దామోదర్ | దామోదర్ నది | బీహార్ |
| 14. | గండక్ | గండక్ | బీహార్ (వాల్మీకి నగర్), ఉత్తరప్రదేశ్ |
| 15. | ఉకాయ్ | తపతి | గుజరాత్ |
| 16. | కాక్రపార | తపతి | గుజరాత్ (చంబల్ నదీలోయ ప్రాజెక్ట్) |
| 17. | 1. జవహర్‌సాగర్ | చంబల్ | రాజస్థాన్ |
| | 2. గాంధీ సాగర్ | చంబల్ | మధ్యప్రదేశ్ |
| 18. | మత్తైతిల్లా | బెట్వా | మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ |
| 19. | తీన్ | రావి | పంజాబ్ |
| 20. | జయక్ వాడి | గోదావరి | మహారాష్ట్ర |
| 21. | మయురాక్షి | మయురాక్షి | పశ్చిమబెంగాల్ |
| 22. | థెయిన్ | రావి | పంజాబ్ |
| 23. | భద్ర | భద్ర | కర్ణాటక |
| 24. | బన్ సాగర్ | సోన్ నది | ఉత్తరప్రదేశ్ |
| 25. | రిహాండ్ ప్రాజెక్ట్ | రిహాండ్ నది | ఉత్తరప్రదేశ్ |
| 26. | ఫరక్కా ప్రాజెక్ట్ | గంగానది | పశ్చిమబెంగాల్ |
| 27. | తావా ప్రాజెక్ట్ | తావా నది | మధ్యప్రదేశ్ |
| 28. | కొయనా | కొయనా | మహారాష్ట్ర |
| 29. | హీరాకుడ్ | మహానది | ఒరిస్సా దేశంలో అతి పొడవైన నది లోయ ప్రాజెక్ట్ |
| 30. | దామోదర్ వ్యాలీ ప్రాజెక్ట్ | | |
| | తిలయా ఆనకట్ట | బార్కర్ | జార్ఖండ్ |
| | మైథాన్ | బార్కర్ | జార్ఖండ్ |
| | కోనార్ | కోనార్ | జార్ఖండ్ |
| | పంచట్ | దామోదర్ | పశ్చిమ బెంగాల్ |
| 31. | దంతెవాడ | దంతెవాడ | ఛత్తీస్ ఘడ్ |
| 32. | డామన్ గంగా | డామన్ గంగా | మహారాష్ట్ర |
| 33. | గుమతి | గుమతి | త్రిపుర |
| 34. | ఘేద్ | ఘేద్ | మహారాష్ట్ర |
| 35. | దిగువ భవాని | భవాని | తమిళనాడు |
| 36. | రామ్ గంగా | రామ్ గంగా | ఉత్తరప్రదేశ్ |

భారత్‌లో అత్యంత పురాతనమైన డ్యాం- కళ్ళవై డ్యామ్ - కావేరి నదిపైన - కరికాళ చోళుని కాలంలో నిర్మించారు. (క్రీ.పూర్వం 1వ శతాబ్దం నుండి క్రీ.శ. 1వ శతాబ్దం వరకు) దీనిని గ్రాండ్ ఆనకట్ట అని కూడా అంటారు.

**కాలువలు**

కేరళ : మలం పూజ, మంగళం, పంచా కాలువలు

కర్ణాటక : ప్రవర, గంగాపూర్, మూధా, నీరా, గోదావరి, తపతి, గిర్నార్ కాలువలు.

తెలంగాణ : లాల్ బహదూర్ శాస్త్రి, లక్ష్మీ, కాకతీయ, సరస్వతి, సోమనాద్రి కాలువలు.

ఒడిసా : మహానది, సంబల్పూర్, భారాఘర్, సనన్ కాలువలు.

పశ్చిమ బెంగాల్ : మయూరాక్షి, దామోదర్, మిడ్నాపూర్, కాంగ్ ఫభాతి కాలువలు.

రాజస్థాన్ : బూస్, ఘగ్గర్, పార్మతి, పిచ్చునా, భరతేపూర్, హరికేన్ కాలువలు.

గుజరాత్ : కాక్రపార, ఉకాయ్, రుద్రమాత, ఓజాత్, తామరి, పానం కాలువలు.

బీహార్ : త్రివేణి కాలువ, గండక్ కాలువలు.

కంభం చెరువు - ప్రకాశం - ఎ.పి. మంచినీరు - దీనినే గుండ్లకమ్మ చెరువు అంటారు.

నైనిటాల్ సరస్సు - ఉత్తరాఖండ్ - మంచినీరు (ఇది మూత్రపిండం / నెలవంక ఆకారంలో ఉండును.)

ఇది విరూపాక సరస్సు

సస్థం కొట్ట సరస్సు - కేరళ - మంచినీటి సరస్సు. దీనిని క్వీన్ ఆఫ్ లేక్స్ అంటారు.



**పాదం సుధాకర్**
ఫ్యాకల్టీ ,9849972622

## బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఉద్యోగాలు




బ్యాంక్ ఆఫ్ బరోడా వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న మేనేజర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 58 మేనేజర్ పోస్టులను భర్తీ చేస్తారు. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 9, 2025వ తేదీలోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోస్టుల వివరాలు ..**

చీఫ్ మేనేజర్(ఇన్వెస్టర్ రిలేషన్స్) పోస్టుల సంఖ్య: 2

మేనేజర్ (ట్రేడ్ ఫైనాన్స్ ఆపరేషన్స్) పోస్టుల సంఖ్య: 14

మేనేజర్‌ఫారెక్స్ అక్విజిషన్ రిలేషన్‌షిప్ పోస్టులసంఖ్య: 37

సీనియర్ మేనేజర్ ఫారెస్ట్ అక్విజిషన్ రిలేషన్‌షిప్ పోస్టుల సంఖ్య: 5

**అర్హతలు**

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే సంబంధిత పనిలో అనుభవం కూడా ఉండాలి.

**వయోపరిమితి**

వయోపరిమితి 24 ఏళ్ల నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.

**దరఖాస్తు తేదీ**

ఈ అర్హతలున్న వారు ఆన్‌లైన్ విధానంలో అక్టోబర్ 9, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు ఫీజు**

జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.850, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ, ఈఎస్ఎం/డీఈఎస్ఎం, మహిళా అభ్యర్థులు రూ.175 చొప్పున ఫీజు చెల్లించవల్సి ఉంటుంది.

**ఎంపిక విధానం**

ఆన్‌లైన్ రాత పరీక్ష, సైకోమెట్రిక్ టెస్ట్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

**వేతన వివరాలు...**

ఎంపికైన వారికి నెలకు ఎంఎంజీ/ఎంస్ - 2 పోస్టులకు రూ.64,820 నుంచి రూ.93,960 వరకు, ఎంఎంజీ/ఎస్-3 పోస్టులకు రూ.85,920 నుంచి రూ.1,05,280 వరకు, ఎస్ఎంజీ/ఎస్-4 పోస్టులకు రూ.1,02,300 నుంచి రూ.1,20,940 వరకు జీతంగా చెల్లిస్తారు.

ఇతర వివరాలు https://bankofbaroda.bank.in/ ద్వారా తెలుసుకోవచ్చు.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

October 2025

1.భారతదేశంలో మొట్టమొదటి బాల్య వివాహ రహిత జిల్లాగా అవతరించిన బలోడ్ ఈ క్రింది వాటిలో ఏ రాష్ట్రంలో కలదు?
1. మధ్యప్రదేశ్ 2. గుజరాత్
3. ఛత్తీస్ ఘడ్ 4. ఉత్తరప్రదేశ్
Answer : 3

**2. వరల్డ్ సోషల్ సెక్యూరిటీ ఫోరం (WSSF) 2025, సదస్సును సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 3, 2025 వరకు ఎక్కడ నిర్వహించారు?**
1. దుబాయ్ 2. అమెరికా
3. మలేషియా 4. మాల్దీవులు
Answer : 3

**3. ప్రపంచ జంతు దినోత్సవాన్ని ప్రతి ఏటా ఏ రోజున నిర్వహిస్తారు?**
1. అక్టోబర్ 2 2. అక్టోబర్ 3
3. అక్టోబర్ 4 4. అక్టోబర్ 5
Answer : 3

**4. భారతదేశంలోని ఏ ప్రాంతంలో ఇటీవల ఓఫియో రిజా ఎచినట అనే కొత్త కాఫీ మొక్క జాతిని కనుగొన్నారు?**
1. పశ్చిమ కనుమలు 2. తూర్పు కనుమలు
3. సుందర్ బన్స్ 4. హిమాలయాలు
Answer : 1

**5. ఇటీవల వార్తల్లో కనిపించిన హుంగా టోంగా అగ్ని పర్వతం ఏ సముద్రంలో ఉంది?**
1. ఆర్కిటిక్ మహాసముద్రం
2. హిందూ మహాసముద్రం
3. దక్షిణ పసిఫిక్ మహాసముద్రం
4. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రం
Answer : 3

**6. 2025 ICC మహిళల క్రికెట్ ప్రపంచ కప్ సందర్భంగా పిల్లలకు సమాన అవకాశాలను ప్రోత్సహించడానికి ICC మరియు UNICEF ప్రారంభించిన ప్రచారం పేరు ఏమిటి?**
1. పిల్లల కోసం ఆట 2. పిల్లలకు వాగ్దానం
3. పిల్లల భద్రత మరియు శ్రేయస్సు
4. పిల్లల కోసం ఛాంపియన్లు
Answer : 2

**7. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకుంటారు?**
1. అక్టోబర్ 1 2. అక్టోబర్ 2



3. అక్టోబర్ 3 4. అక్టోబర్ 4
Answer : 1

**8. భూ పరిపాలన మరియు విపత్తు నిర్వహణపై జాతీయ సమావేశాన్ని ఎక్కడ నిర్వహించారు?**
1. గుజరాత్ 2. హర్యానా
3. ఒడిస్సా 4. ఉత్తరాఖండ్
Answer : 1

**9. భగవాన్ మహావీర్ వన్యప్రాణుల అభయ అరణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?**
1. తమిళనాడు 2. గోవా
3. కర్ణాటక 4. ఆంధ్ర ప్రదేశ్
Answer : 2

**10. భారతదేశంలో మంచు చిరుతల పూర్తి జనాభా అంచనాను నిర్వహించిన మొదటి రాష్ట్రం/ కేంద్రపాలిత రాష్ట్రం ఏది?**
1. సిక్కిం 2. అరుణాచల్ ప్రదేశ్
3. హిమాచల్ ప్రదేశ్ 4. లడక్
Answer : 3

**11. సామాజిక భద్రతలో అత్యుత్తమ సాధనకు గాను 2025 అంతర్జాతీయ సామాజిక భద్రత సంఘం అవార్డును ఏ దేశం అందుకుంది?**
1. బంగ్లాదేశ్ 2. భారతదేశం
3. నేపాల్ 4. మయన్మార్
Answer : 2

**12. 11 వ ప్రపంచ గ్రీన్ ఎకానమీ సమ్మిట్ (WGES) 2025 ఎక్కడ జరిగింది?**
1. దుబాయ్ 2. అబుదాబి
3. రియాద్ 4. కైరో
Answer : 1

**13. NCC యొక్క 35 వ డైరెక్టర్ జనరల్ గా బాధ్యతలు స్వీకరించిన వారు?**
1. గుర్బీర్ పాల్ సింగ్ 2. వీరేంద్ర వాట్స్
3. ద్వివేది 4. విక్రమ్ సింగ్
Answer : 2

**14. యూనిసెఫ్ తొలిసారిగా బాల పరిరక్షణ నవీకరణ నిధి( CPIF) నీ ఎక్కడ ఏర్పాటు చేసింది?**
1. భారతదేశం 2. శ్రీలంక
3. నేపాల్ 4. బంగ్లాదేశ్
Answer : 1

**15. 2025 ప్రపంచ పారా అథ్లెటిక్స్ లో పథకాల పట్టికలో మొదటి స్థానంలో నిలిచిన దేశం?**
1.భారత్ 2. చైనా
3. బ్రెజిల్ 4. రష్యా
Answer : 3



**N.Jagadeesh,**
**Content Writer**
**V. J. Study Circle**

**బీహార్ ఎన్నికల్లో కొత్తగా 17 సంస్కరణలు..**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం కొత్తగా 17 సంస్కరణలు తీసుకువస్తున్నట్టు ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ ప్రకటించారు.

- ఓటర్ రిజిస్ట్రేషన్ జరిగిన 15 రోజుల్లో 'ఎపిక్' (ఎలక్ట్రో ఫోటో ఐడెంటిటీ కార్డులు) డెలివరీ చేయాలి.
- ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,200 మందికి మించి ఓటర్లు ఉండరు. ప్రస్తుతం 1,500 మంది ఓటర్లు ఉంటున్నారు.
- బీహార్ ఎన్నికలను ఈ సారి రెండు దశల్లోనే పూర్తి చేస్తారు.. గతంలో మూడు విడతల్లో జరిగింది.
- ఈవీఎంలలో పొందుపరిచే బ్యాలెట్ పేపర్లలో అభ్యర్థుల కలర్ ఫోటోలను ఉంచనున్నారు.
- సీరియల్ నెంబర్ కూడా పెద్దగా కనిపించేలా ఏర్పాట్లు
- బూత్ స్థాయి అధికారులకు అధికారిక ఐడీ కార్డులు ఇస్తారు. దీంతో వారిని గుర్తించడం తేలికవుతుంది.
- రాష్ట్రంలోని ప్రతి పోలింగ్ బూత్ వద్ద మొబైల్ ఫోన్లు డిపాజిట్ చేసే సౌకర్యం.
- ఎన్నికల ప్రక్రియకు మరింత పారదర్శకత కల్పిస్తూ అన్ని పోలింగ్ స్టేషన్లలోనూ వెబ్‌కాస్టింగ్ కవరేజ్
- పోలింగ్ స్టేషన్లలో 100% వెబ్‌కాస్టింగ్
- ఈసీఐనెట్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ఎన్నికల సరళి గురించి అప్‌డేట్.. ఓటింగ్ జరుగుతున్న సమయంలో ప్రతి రెండు గంటలకు ఒకసారి ఈ యాప్‌లో ఓటింగ్ డేటా అప్‌డేట్ అవుతుంది.
- ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను కొత్తగా ఇవ్వనున్నారు. ఆ స్లిప్స్‌పై ఓటరు ఐడీ నెంబర్ స్పష్టంగా కనిపిస్తుంది.
- అభ్యర్థులను పోలింగ్ స్టేషన్ల నుంచి 100 మీటర్ల దూరం వరకే అనుమతిస్తారు.
- చివరి రెండు రౌండ్ల EVM లెక్కింపుకు ముందు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును తప్పనిసరి. ఈవీఎం డేటా సరిపోలడం లేదంటూ ఫిర్యాదులు వచ్చినప్పుడు వీవీప్యాట్ స్లిప్పులను తప్పనిసరిగా వెరిఫై చేస్తారు.

# విద్య, ఉద్యోగ సమాచారం




**రైల్వేలో ఉద్యోగాలు**

జైపుర్ రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ (ఆర్ఆర్‌సీ) నార్త్ వెస్ట్రన్ రైల్వే ఎన్‌డబ్ల్యూఆర్ పరిధిలో వర్క్‌షాప్, యూనిట్‌లలో 2,094 యాక్ట్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీస్ (అజ్‌మేర్), డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీస్ (బికనీర్), డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీస్ (జైపుర్), డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీస్ (జోధ్‌పుర్), బీటీసీ క్యారేజ్ (అజ్‌మేర్), బీటీసీ లోకో (అజ్‌మేర్), క్యారేజ్ వర్క్స్ షాప్ (బికనీర్), క్యారేజ్ వర్క్స్ షాప్ (జోధ్‌పుర్).. వర్క్‌షాప్‌లు, యూనిట్లలో ఈ ఖాళీలను భర్తీ చేయనుంది.

యాక్ట్ అప్రెంటిస్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం 50 శాతం మార్కులతో పదో తరగతిలో ఉత్తీర్ణత పొందాలి. సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి. ఎలక్ట్రికల్, కార్పెంటర్, పెయింటర్, మేసన్, పైప్ ఫిట్టర్, ఫిట్టర్, కార్పెంటర్, డీజిల్ మెకానిక్, వెల్డర్, మెకానికల్, డీజిల్ మెకానికల్, ఎలక్ట్రీషియన్, మెషినిస్ట్ తదితర ట్రేడుల్లో ఖాళీలు ఉన్నాయి.

అభ్యర్థుల వయోపరిమితి నవంబర్ 02, 2025 నాటికి 15 నుంచి 24 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 2, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుము కింద జనరల్ అభ్యర్థులు రూ.100 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు. మెట్రిక్యులేషన్, ఐటీఐ మార్కులు, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్



ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

**సివిల్స్ (ప్రిలిమినరీ) పరీక్షలు ముగిసిన వెంటనే ఆన్సర్ కీ**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు ముగిసిన వెంటనే తాత్కాలిక సమాధాన కీని యూపీఎస్సీ విడుదల చేయనుంది. యూపీఎస్సీ ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం ప్రకారం పరీక్షల ప్రక్రియ పూర్తయి తుది ఫలితాలు వచ్చిన తర్వాత మాత్రమే ఆన్సర్ కీ విడుదల చేస్తుంది. సివిల్ సర్వీసెస్ పరీక్ష మొత్తం ప్రక్రియ ముగిసిన తర్వాత పరీక్ష మార్కులు, కట్-ఆఫ్ మార్కులు, సమాధాన కీ ప్రచురించడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండటం లేదు. దీనిపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఫలితంగా సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు ముగిసిన వెంటనే తాత్కాలిక సమాధాన కీని యూపీఎస్సీ విడుదల చేయాలని నిర్ణయించింది.

**జేఈఈ మెయిన్ షెడ్యూల్ .....**

దేశ వ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత విద్యాసంస్థల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ మెయిన్ 2026 సెషన్ 1 నోటిఫికేషన్ త్వరలోనే ఎన్టీయే ప్రకటించనుంది. ఈ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారు.

జాతీయస్థాయి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష జేఈఈ మెయిన్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ యేటా జనవరి, ఏప్రిల్ రెండు విడతల్లో ఈ పరీక్షలను నిర్వహిస్తుంది. ఇంటర్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులు అభ్యసిస్తున్న విద్యార్థులు జేఈఈ మెయిన్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. జేఈఈ సెషన్ 1 పరీక్షకు అక్టోబర్‌లో ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయని ఎన్టీయే స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో దరఖాస్తుల సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ఆధార్ వంటి కీలక ధ్రువపత్రాలను ముందుగానే అప్‌డేట్ చేసుకోవాలని సూచిస్తూ ప్రకటన వెలువరించింది. ఇక జేఈఈ మెయిన్ సెషన్ 1 రాత పరీక్ష 2026 జనవరిలో, సెషన్ 2 పరీక్ష ఏప్రిల్‌లో జరుగుతుందని ఎన్‌టీఏ అందులో స్పష్టం చేసింది.ఇతర వివరాలు జేఈఈ మెయిన్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

**మెడిసన్‌లో నోబెల్ పురస్కారాలు**

వైద్య శాస్త్రంలో చేసిన విశేష కృషికిగాను ప్రముఖ శాస్త్రవేత్తలు మేరీ ఇ.బ్రున్‌కో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకాగుచీకి ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం లభించింది. రోగనిరోధక వ్యవస్థను ఎలా అదుపులో ఉంచుతారనే దానిపై పరిశోధన చేసినందుకు అమెరికాకు చెందిన మేరీ ఇ బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, జపాన్‌కు చెందిన షిమోన్ సకాగుచి నోబెల్ బహుమతిని గెలుచుకున్నారు. నోబెల్ బహుమతులు భౌతిక శాస్త్రంలో, రసాయన శాస్త్రంలో, సాహిత్యంలో, వైద్యశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, ప్రపంచ శాంతికి కృషిచేసిన సామాజికవేత్తలకు ప్రతియేటా బహూకరిస్తుంటారు. మిగతా పురస్కారాలను త్వరలో ప్రకటించనున్నారు. దీనిపై ప్రత్యేక కథనం వచ్చే సంచికలో చూడండి.